www.aksharadarbar.com
బుధవారం 02, అక్టోబర్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :203 | పేజీలు : 06 | వెల : 05

ఎంగిలిపూల సంబురం

- ఊరూరా బతుకమ్మ సందడి
- 9 రోజులపాటు కన్నుల పండువగా వేడుకలు

తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్న బతుకమ్మ వేడుకలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మహాలయ అమవాస్య నుంచి తొమ్మిది రోజులపాటు కన్నులపండువగా వేడుకలు కొనసాగనున్నాయి. తొలిరోజు బుధవారం ఎంగిలిపూల బతుకమ్మను పేర్చి మహిళలు వేడుకలకు శ్రీకారం చుట్టారు. ఉదయం నుంచే తీరొక్క పూలు తెచ్చి ఉపవాసంతో బతుకమ్మను పేర్చి గౌరమ్మను ప్రతిష్టించి పూజలు చేశారు. సాయంత్రం తీరొక్క బతుకమ్మలతో పిల్లాపాపలతో ఆయా గ్రామాల్లోని గుళ్లు, చెరువుల వద్దకు చేరుకొని మహిళలు ఆడిపాడారు. గౌరమ్మ గౌరమ్మ ఉయ్యాలో అంటూ.... ఒక్కేసి పువ్వేసి చందమామ అంటూ.... బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. కోలాటాలు, పాటలు, వాయనాలతో పూల పండగకు అపూర్వ స్వాగతం పలికారు.

05

–అక్షర దర్బార్, వరంగల్

విషాదం

- పిడుగుపాటుకు ముగ్గురు బలి..
- హన్మకొండ జిల్లా చెల్లపల్లి గ్రామంలో ఇద్దరు మహిళ కూలీలు..
- భూపాలపల్లి జిల్లా రంగయ్యపల్లిలో వ్యవసాయ కూలీ మృతి
- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

02

ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి కసరత్తు

- రేపటి నుంచి ఏడో తేదీ వరకు అధికారుల సర్వే
- 5 రోజులపాటు కుటుం సమగ్ర వివరాల సేకరణ..
- 119 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టులు..
- గ్రేటర్ వరంగల్ పరిధిలో 4 డివిజన్లు..
- 10, 48, 12, 38 డివిజన్లలో ప్రత్యేక బృందాల ఏర్పాటు
- అధికారులకు బల్దియా కమిషనర్ వాకడే దిశానిర్దేశం

02

డీల్ @ రియల్టర్!

కాజీపేట జాగీర్ వద్ద మూడున్నర ఎకరాలపై ఓ వ్యక్తి కన్ను

రెవెన్యూ శాఖలోని కొందరు అధికారులు తమ స్వప్రయోజనాల కోసం రియల్టర్లను చేరదీస్తున్నారు. అక్రమార్జన కోసం వారిని ఆదాయ వనరుగా మలుచుకుంటున్నారు. చివరకు రియల్టర్లు కేంద్రంగా తమ అక్రమాలకు తెరలేపుతున్నారు. ఈ క్రమంలో వ్యవసాయ భూముల్లో అనుమతులు లేకుండా వెలుస్తున్న అక్రమ వెంచర్లలోని ప్లాట్లను దర్జాగా రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. ప్లాట్లను వ్యవసాయ భూమిగానే తాము రిజిస్ట్రేషన్ చేస్తున్నందుకు ఒక్కో ప్లాట్ కు ముందుగానే రేటు ఫిక్స్ చేసి ముడుపులు స్వీకరిస్తున్నారు. అంతేకాదు మరో అడుగు ముందుకేసి తమ దృష్టికి వచ్చిన వివాదం గల భూముల్లో రియల్టర్లను దింపుతున్నారు. హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలోని కాజీపేటజాగీర్ వద్ద ఇదే జరిగింది. ఇక్కడ ఒకరికి చెందిన మూడున్నర ఎకరాలపై వివాదం నడుస్తుండగా రెవెన్యూ అధికారి ఓ రియల్టర్ ను రంగంలోకి దింపి 'విజయ' తీరాలకు చేరారు. ఇద్దరు గొడవ పడుతుంటే మధ్యలో రియల్టర్ కు విలువైన మూడున్నర ఎకరాలపై హక్కులు కల్పించి తన మార్క్ చాటారు.

-అక్షరదర్బార్, నిఘావిభాగం

- సాదా బైనామా సృష్టితో భూమికి హక్కు పొందిన సదరు వ్యక్తి
- ఓ ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్లగా బాధితుడికి ఊరట
- వివాదానికి తెరపడే క్రమంలో రంగంలోకి ఓ రియల్టర్
- ముందస్తు అవగాహనతో ఆ రియల్టర్ కు మూడున్నర ఎకరాలు కట్టబెట్టిన రెవెన్యూ అధికారి
- పట్టాదారు పాస్ పుస్తకం అందజేతతో రూ.లక్షల లబ్ధి

06

దొంగలు దొరికిండ్రు..

- మహిళతో సహా ముగ్గురు అరెస్ట్
- సెప్టెంబర్ 30న దేవన్నపేట గ్రామస్తుడిపై దాడి
- పదివేల రూపాయలు దోచుకొని సెల్ ఫోన్‌తో పరార్
- హన్మకొండ పోలీస్‌స్టేషన్‌లో బాధితుడి ఫిర్యాదు
- బస్టాండ్‌లో నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

04

చిక్కుల్లో చల్లా..

- పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డిపై ఫోర్జరీ కేసు
- మాదాపూర్ పీఎస్‌లో బాధితుడి ఫిర్యాదు
- తనను చంపుతామని బెదిరిస్తున్నారని కంప్లెంట్
- దర్యాప్తు జరుపుతున్న పోలీసులు

03

అశోక్‌బాబుపై వేటు

- యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అసిస్టెంట్ రిజిస్ట్రార్ సస్పెన్షన్
- ఉత్తర్వులు జారీ చేసిన కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి
- ఏఆర్‌పై గతంలో నుంచే అనేక అవినీతి ఆరోపణలు
- విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశాలు..

06

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

ఫ్యామిలీ డిజిటల్

కార్డుల జారీకి కసరత్తు

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖడే, పాల్గొన్న అధికారులు

- రేపటి నుంచి ఏడో తేదీ వరకు అధికారుల సర్వే
- 5 రోజులపాటు కుటుంబ సమగ్ర వివరాల సేకరణ..
- 119 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టులు..
- గ్రేటర్ వరంగల్ పరిధిలో 4 డివిజన్లు..
- 10, 48, 12, 38 డివిజన్లలో ప్రత్యేక బృందాల ఏర్పాటు
- అధికారులకు బల్దియా కమిషనర్ వాకడే దిశానిర్దేశం

అక్షరదర్బార్, హన్మకొండ: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతో ఫ్యామిలీ డిజిటల్ కార్డులకు ప్రభుత్వం రూపకల్పన చేస్తోంది. ఈకార్డులతో లబ్ధిదారులు ఎక్కడైనా రేషన్, ఆరోగ్య సేవలు పొందేలా ఏర్పాట్లు చేస్తోంది. ఫ్యామిలీ డిజిటల్ కార్డులో ప్రతి కుటుంబ సభ్యుడి హెల్త్ ప్రొఫైల్ ఉండాలని, అది దీర్ఘకాలంలో వైద్య సేవలకు ఉపయోగపడుతుందని అభిప్రాయపడుతోంది. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఈక్రమంలోనే తెలంగాణవ్యాప్తంగా మొత్తం 119 శాసనసభ నియోజకవర్గాల పరిధిలో ఒక పట్టణ, ఒక గ్రామీణ ప్రాంతాన్ని ఎంపిక చేసింది. పైలెట్ ప్రాజెక్టు కింద ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి కార్యాచరణ ప్రారంభించింది. అక్టోబర్ 3వ తేదీ నుంచి ఏడో తేదీ వరకు 5 రోజులపాటు సర్వే చేపట్టేందుకు అధికార యంత్రాంగం సిద్ధమైంది. ప్రభుత్వం వద్దనున్న రేషన్ కార్డు, పింఛన్ – స్వయం సహాయక సంఘాలు, రైతు భరోసా, రుణమాఫీ, బీమా, ఆరోగ్యశ్రీ తదితర డేటాల ఆధారంగా ఇప్పటికే కుటుంబాల గుర్తింపునకు సంబంధించిన ప్రక్రియ పూర్తయిందని, పైలట్ ప్రాజెక్టులో దానిని నిర్ధారించుకోవడంతోపాటు కొత్త సభ్యులను జత చేయడం, మృతిచెందిన వారిని తొలగించడం చేయనున్నామని అధికారులు తెలిపారు.

బల్దియా పరిధిలో..

ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం పక్కా సమాచారం సేకరించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో అధికారులు, సర్వే బృందాలకు ఏర్పాటు చేసిన సమావేశానికి కమిషనర్ హాజరై తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్ సర్వే నిర్వహణ తీరును సిబ్బందికి దృశ్యమాధ్యమం ద్వారా వివరించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ... ఈనెల 3 నుండి 7 వరకు బల్దియా పరిధి హనుమకొండలో 10, 48వ డివిజన్లలలో, వరంగల్‌లోని 12, 38 డివిజనల్లలో పైలెట్ ప్రతిపాదికన సర్వే నిర్వహించనున్నామని తెలిపారు. ఇందుకోసం అధికారులు సిబ్బందినీ సమన్వయం చేస్తూ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు. రెండు జిల్లాలకు జీడబ్ల్యూఎంసీకి చెందిన డిప్యూటీ కమిషనర్లు, సంబంధిత హన్మకొండ, వరంగల్ ఆర్డీవోలు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తూ పర్యవేక్షిస్తారని, ప్రతి బృందానికి సుపరింటెండెంట్ / సీనియర్ అసిస్టెంట్ స్థాయి అధికారి టీం లీడర్‌గా వ్యవహరిస్తారని కమిషనర్ తెలిపారు. ఇందులో వార్డు అధికారి, బిల్ కలెక్టర్, ఆర్పీలు, సభ్యులుగా ఉంటారని పేర్కొన్నారు.

కమిషనర్ దిశానిర్దేశం

ప్రతిరోజు 50 కుటుంబాల సమగ్ర సమాచారాన్ని ఆయా బృందాలు సేకరిస్తాయని, ఇందుకోసం సంబంధిత డివిజన్ ప్రజలు సహకరించాలని కమిషనర్ తెలిపారు. రాష్ట్రప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలకు ఈ డిజిటల్ కార్డుకు ఎలాంటి సంబంధంలేదని, రాష్ట్ర ప్రభుత్వం అందించే యూనిక్ ఐడీ అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు ప్రతి కుటుంబానికి వచ్చేలా ఇంటింటికి వెళ్లి ప్రతి కుటుంబం వివరాలు వాస్తవ సమగ్ర సమాచారాన్ని సేకరించి నమోదు చేయాలన్నారు. గతంలో ఇంటి యజమాని (పురుషుడు) ప్రామాణికంగా తీసుకొని సర్వేలు నిర్వహించామని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈసారి మహిళను యజమానిగా తీసుకున్నామని తెలిపారు. సదరు కుటుంబానికి చెందిన వ్యక్తుల అభిప్రాయం మేరకు మాత్రమే మహిళను యజమానిగా తీసుకొని సమాచారం

మృతి చెందిన ఇటుకాల నిర్మల, సోలంకి రమ

పిడుగుపాటుతో ముగ్గురు మహిళలు మృతి

అక్షర దర్బార్, ఆత్మకూర్/రేగొండ : బుధవారం సాయంత్రం కురిసిన భారీ వర్షంతో పిడుగుపాటుకు గురై ముగ్గురు మహిళా కూలీలు అక్కడికక్కడే మృతి చెందారు. ఆత్మకూరు మండలం చౌళ్లపల్లి గ్రామానికి చెందిన ఇటుకల నిర్మల(48), సోలంకి రమ (43), రేగొండ మండలం రంగయ్యపల్లికి చెందిన కరట్లపల్లి లక్ష్మి(45) పిడుగుపాటుకు గురై మృతి చెందారు. బుధవారం వ్యవసాయ పనులకు వెళ్లిన వీరు మధ్యాహ్నం కురిసిన వర్షానికి ఉరుములతో కూడిన పిడుగు పాటుకు అక్కడికక్కడే మరణించారు. ఇటుకల నిర్మలకి ముగ్గురు ఆడపిల్లలు, సోలెంకి రమకి ఇద్దరు పిల్లలు, కరట్ల పేల్లి లక్ష్మికి ఇద్దరు కూతుర్లు, కొడుకు ఉన్నారు.

కరట్లపల్లి లక్ష్మి

ఎమ్మెల్యే గండ్ర పరామర్శ.

పిడుగుపాటు తో మహిళా రైతు కరట్లపల్లి లక్ష్మీ మృతి చెందిన విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రంగయ్యపల్లి గ్రామానికి చేరుకుని మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

వడివడిగా అడుగులు

- ఇందిరమ్మ ఇంటి పథకంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- దసరాలోపు కమిటీల ఏర్పాటుకు చర్యలు
- వరంగల్ జిల్లా ప్రజాప్రతినిధులతో ఇన్చార్జి మినిస్టర్ పొంగులేటి భేటీ..
- లబ్ధిదారుల ఎంపిక, కమిటీల ఏర్పాటుపై కసరత్తు
- హాజరైన మంత్రులు సీతక్క, కొండా సురేఖతోపాటు
- 11 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు
- గతంలో రెండు పర్యాయాలు రివ్యూ మీటింగ్‌కు పలువురు గైర్హాజర్..
- నిన్నటి హైదరాబాద్ సమావేశానికి ప్రజాప్రతినిధులంతా హాజరు..
- హర్షం వ్యక్తం చేస్తున్న పార్టీ శ్రేణులు

అక్షరదర్బార్, హైదరాబాద్ : ఇందిరమ్మ ఇంటి పథకంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించింది. ఇందుకోసం ఒడి ఒడిగా అడుగులు వేస్తోంది. పథకం అమలుకు కావాల్సిన విధి విధానాలు, మార్గదర్శకాలను ఇప్పటికే కొలిక్కితెచ్చింది. తొలుత నియోజకవర్గానికి 3,500 చొప్పున రాష్ట్రవాప్తంగా 4,16,500 ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించినా... వాటిని 10 లక్షలకు పెంచింది. డిసెంబరులో నిర్వహించిన ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం 82 లక్షల దరఖాస్తులు రాగా, వీటిలో పట్టణాల్లోవి 23.50 లక్షలు, గ్రామాల్లోవి 58.50 లక్షలున్నాయి. మొదటి దశలో.. అంటే ఈ ఆర్థిక సంవత్సరంలో సొంత స్థలం ఉన్నవారికి, రెండో దఫాలో స్థలం లేనివారికి ఇవ్వనున్నారు. పథకాన్ని అత్యంత పారదర్శకంగా అమలు చేసేందుకు అప్ డేటెడ్ సాఫ్ట్‌వేర్ వినియోగంతోపాటు, గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు కమిటీలను నియమించనుంది. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇన్చార్జి మినిస్టర్, రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వరంగల్ జిల్లా ప్రజాప్రతినిధులతో మంగళవారంరాత్రి హైదరాబాద్‌లో భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. జిల్లా మంత్రులు కొండా సురేఖ, సీతక్కతో పాటు 11 మంది అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లతోపాటు ఆరు జిల్లాల డీసీసీ అధ్యక్షులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

గత మీటింగ్ కు భిన్నంగా..

ఈసమావేశంలో ప్రధానంగా ఇందిరమ్మ ఇంటి పథకంపైనే చర్చించినట్లు సమాచారం. లబ్ధిదారుల ఎంపిక కోసం దసరా నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించిన నేపథ్యంలో ఆదిశగా ప్రజాప్రతినిధులు తగిన ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. గ్రామ, వార్డు, మండల, పట్టణ, నియోజకవర్గ, జిల్లాస్థాయి కమిటీల ఏర్పాటుకు విధి విధినాలు రూపొందించాలని పొంగులేటి జిల్లా ప్రజాప్రతినిధులకు సూచించారు. కమిటీల్లో సభ్యులు ఎవరు ఉండాలనే అంశంపైనా చర్చ జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఇందిరమ్మ ఇంటి పథకం అమల్లో లోటుపాట్లు ఉండొద్దని, అత్యంత పారదర్శంగా పథకాన్ని అమలు చేయాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులపై ఉందని పొంగులేటి జిల్లా నేతలకు దిశానిర్దేశం చేశారు. వరంగల్ జిల్లాలోని ప్రజాప్రతినిధులతో ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి గతంలో రెండుసార్లు మీటింగ్ నిర్వహించగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు అంతా పాల్గొనలేదు. నిన్ని హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో మాత్రం ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులంతా హాజరవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈక్రమంలోనే పార్టీ శ్రేణుల్లోనూ జోష్ నెలకొంది.

చిక్కుల్లో చల్లా..

- పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డిపై ఫోర్జరీ కేసు
- మాదాపూర్ పీఎస్‌లో బాధితుడి ఫిర్యాదు
- తనను చంపుతామని బెదిరిస్తున్నారని కంప్లైంట్
- దర్యాప్తు జరుపుతున్న పోలీసులు

అక్షరదర్బార్, పరకాల : బీఆర్ఎస్ సీనియర్ నేత, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిపై ఫోర్జరీ కేసు నమోదైంది. తన సంతకాన్ని ఫోర్జరీ చేశారని విజన్ రిసార్ట్స్ పార్ట్‌నర్ రాజశేఖర్‌రావు ఫిర్యాదు మేరకు మాదాపూర్ పోలీసులు ధర్మా రెడ్డితోపాటు రియల్టర్ పురుషోత్తంనాయుడుపై కేసు నమోదు చేశారు. తన స్లాన◌ికి సంబంధించి తనకు తెలియకుండానే ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించారని రాజశేఖర్‌రావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన ఇంట్లోకి అక్రమంగా చొరబడి కుటుంబ సభ్యులను బెదిరించారని, మాజీ ఎమ్మెల్యే ధర్మా రెడ్డి తనను చంపుతామని హెచ్చరిస్తున్నాడని ఫిర్యాదులో రాజశేఖర్ రావు పేర్కొన్నారు. అంతేగాక ఓ స్థలానికి సంబంధించి డాక్యుమెంట్లపై తన సంతకాన్ని ఫోర్జరీ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈమేరకు పోలీసులు ధర్మారెడ్డిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలుపెట్టారు. బాధితుడు అందజేసిన పేపర్లను పరిశీలించారు. మరి పోలీసుల దర్యాప్తులో ఇంకెన్ని విషయాలు వెలుగులోకి వస్తాయో వేచిచూడాలి. కాగా సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యేపై ఫోర్జరీ కేసు నమోదవడం బీఆర్ఎస్‌లో కలకలంరేపింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ వార్త తీవ్ర చర్చనీయాంశమైంది.

లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే జీఎస్సార్

చెక్కులు పంపిణీ..

అక్షర దర్బార్, పరకాల : శాయంపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 62 మంది కళ్యాణలక్ష్మీ, షాదీము బారక్ లబ్ధిదారులకు రూ.62,07,192 విలువ గల చెక్కులను బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఎంతో అండగా కళ్యాణలక్ష్మి పథకం నిలుస్తుందని తెలిపారు. ఈ పథకం ప్రజాప్రభుత్వంలో నేరుగా లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు అందుతుందన్నారు.

వయోవృద్ధులకు అండగా నిలవాలి

- వారిని ప్రేమతో గౌరవంగా చూసుకోవాలి
- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రామచంద్రా రావు

అక్షర దర్బార్, భూపాలపల్లి: వయస్సు పైబడిన పెద్దలను ప్రేమతో గౌరవంగా చూసుకోవాలని, వారికి అండగా నిలవాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రామచంద్రా రావు అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధి కార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక వృద్ధాశ్రమంలో బుధవారం ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ పెద్దవయసు వారు ప్రేమ, మర్యాద, ప్రశాంతతిని, తప్ప ఏమి ఆశించరు అని అన్నారు. వారి ఆరోగ్యం బాగుండా లంటే మానసిక ప్రశాంతతని, మనో ధైర్యాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాది మంగళపల్లి రాజ్ కుమార్, మెడికల్ ఆఫీసర్ సంపత్, వృద్ధాశ్రమ నిర్వాహకురాలు శైలజ, పారా మెడికల్ సిబ్బంది, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న జడ్జి

గ్రామాభివృద్ధిలో సిబ్బంది పాత్ర కీలకం

దుగ్గొండి ఎంపీడీవో అరుంధతి

అక్షర దర్బార్, దుగ్గొండి: గ్రామాల అభివృద్ధిలో గ్రామపంచాయతీ సిబ్బంది పాత్ర కీలకమని దుగ్గొండి మండలాభివృద్ధి అధికారిణి లెక్కల అరుంధతి అన్నారు. బుధవారం రేషన్ పల్లి గ్రామంలో గాంధీ జయంతి సందర్భంగా పంచాయతీ సిబ్బందిని ఎంపీడీవో సన్మానించి నూతన వస్త్రాలు అందజేశారు. గ్రామాభివృద్ధిలో ప్రజలను భాగస్వాములను చేస్తూ అభివృద్ధి లక్ష్యంగా ఆదర్శ గ్రామ నిర్మాణానికి పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ శ్రీనివాస్ , ఏపీఓ శ్రీనివాస్ , పంచాయతీ కార్యదర్శి వేముల అశోక్, స్వరూప ఇసంపెల్లి , శ్రీమాతా మసాలా రాజు పాల్గొన్నారు

పంచాయతీ సిబ్బందిని సన్మానిస్తున్న ఎంపీడీవో అరుందతి

మహిళల అభివృద్ధికి ప్రభుత్వ తోడ్పాటు

మంత్రి శ్రీధర్ బాబు

మహిళా శక్తి క్యాంటిన్ ను ప్రారంభిస్తున్న మంత్రి

అక్షర దర్బార్,మహాదేవపూర్ : మహిళలు వాణిజ్య వ్యాపార రంగాలలో అభివృద్ధి చెందడానికి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవరాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటున అందిస్తుందని మహిళలు అన్ని రంగాల్లో ముందుండి అభివృద్ధి పథంలో నడవాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని వివరించారు. మహిళా గ్రూపులకు 20 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు అనంతరం మహిళా శక్తి క్యాంటీన్లో అల్పాహారం సేవించి మహిళ లకు రుచిగా ఉందని కితాబులు ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, డి ఆర్ డి ఏ పి డి, మాజీ ఎంపీపీ రాణిబాయి, మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ, పి ఎస్ సి ఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు,తోపాటు పలు శాఖల అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నిమ్మగడ్డ పరామర్శ!

అక్షర దర్బార్ సంగెం : సంగెం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోడూరి సదయ్య తండ్రి వీరమల్లు అకాల మరణంతో విషాదంలో ఉన్న వారి కుటుంబాన్ని బీఆర్ఎస్ జిల్లా నాయకులు రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు పరామర్శించారు. కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యకులు పసునూటి సారంగపాణి , సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి, మాజీ సర్పంచ్ గుండేటి బాబు ,పూజారి గోవర్ధన్ , వాసం సాంబయ్య , మాజీ ఎంపిటిసి సుతారి బాలకృష్ణ, రంగరాజు నరసింహస్వామి, వీరచారి,దోపతి సమ్మయ్య పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు

సీసీ కెమెరాలు ప్రారంభం

అక్షర దర్బార్,భూపాలపల్లి: భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదవ వార్డులో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్ బుధవారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, దొంగతనాలు జరగకుండా సీసీ కెమెరాలే ముఖ్య పాత్ర వహిస్తాయని అన్నారు. గతంలో సుభాష్ కాలనీలో జరిగిన హత్య కేసులో సీసీ కెమెరాలే నిందితులను పట్టించా యని ఆయన గుర్తు చేశారు. పట్టణంలో అన్ని కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవా లని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నూనె రాజు, పిప్పాల రాజేందర్, లక్కం దేవేందర్, సుధాకర్, శ్రీనివాస్, తిరుప తి గౌడ్, అనిల్, మురుకుంట్ల కిరణ్ తదిత రులు పాల్గొన్నారు

సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న సీఐ

డీఎస్పీ ఉమ్మడి జిల్లా ఇంఛార్జిగా సుమన్

అక్షర దర్బార్, పరకాల : ధర్మ సమాజ్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జిగా నడికూడ మండలం కౌకొండ గ్రామానికి చెందిన మేకల సుమన్ ను నియమిస్తు న్నట్లు ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ప్రకటించారు. తెలంగాణ గడ్డపై బహుజనుల రాజ్యాధికారం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ, సర్వాయి పాపన్న గౌడ్, సమ్మక్క సారక్క రాజ్య స్థాపన కోసం పనిచేయాలని సూచించారు. నన్ను నమ్మి నాకు బాధ్యతలు అప్ప గించిన రాష్ట్ర అధ్యక్షులు విశారదన్ కి సుమన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర జిల్లా నాయకులు సాయిబాబా, రాజు, రవీందర్, రమేష్, ప్రసాద్, మురళి, రవి, సునీల్, శ్రావణ్, పూర్ణచందర్, శ్రీకాంత్, చిరంజీవి, తరుణ్ లకు సుమన్ అభినందనలు తెలిపారు.

కేసముద్రంలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న జీఎస్సార్


నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మొలుగూరి

జాతిపితకు ఘన నివాళి..

- ఘనంగా గాంధీ జయంతి వేడుకలు
- జిల్లా వ్యాప్తంగా నివాళి..
- పలు చోట్ల జీపీ సిబ్బందికి సన్మానం
- వృద్ధులు, చిన్నారులకు పండ్లు పంపిణీ

అక్షర దర్బార్, పరకాల : జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా పరకాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

మాజీ ఎమ్మెల్యే మొలుగూరి నివాళి..

మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగురి భిక్షపతి పాల్గొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ ఒంటెరు రామ్మూర్తి, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు ఇర్ల చిన్ని తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే జీఎస్సార్

శాయంపేట మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బాపూజీ జీవితం సత్యం, సామరస్యం, సమానత్వం అనే సిద్ధాంతాలతో గడిచిందన్నారు. గాంధీ ఆదర్శాలు దేశ ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు.

లక్ష్మీపురంలో..

లక్ష్మీపురం గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పుట్ట ఓంకార్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి కం టెస్టెడ్ ఎమ్మెల్యే ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ హాజరై గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు..

సంగెంలో..

అక్షర దర్బార్ సంగెం : సంగెం మండల కేంద్రంలో జరిగిన గాంధీ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సొల్లేటి మాధవరెడ్డి హాజరై గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షుడు గోపతి రవి యాదవ్, మునుకుంట్ల మోహన్,ఆగపాటి రాజు, గుండేటి శ్రీకర్ ,మెట్టుపల్లి బాబు, నల్లతీగల రవి,పెంతాల ప్రతాపరెడ్డి, జున్ను రాజకుమార్ కోతి చంద్రమౌళి, సారయ్య పాల్గొన్నారు.

బిట్స్ లో..

అక్షర దర్బార్, నర్సంపేట రూరల్ : లక్నేపల్లి బాలాజీ విద్యాసంస్థల్లో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

అహింసే బాపూజీ మార్గం

అక్షర దర్బార్,మహాదేవపూర్: అహింస బాపూజీ మార్గమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం గాంధీ, ఎల్బీ శాస్త్రి జయంతిని పురస్కరించుకొని మహాదేవపూర్ డిగ్రీ కళాశాలలో వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

దుగ్గొండిలో..

అక్షర దర్బార్, దుగ్గొండి: మండలంలోని గిర్నిబావి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను మండల అధ్యక్షులు ఎర్రెల్ల బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

కేసముద్రంలో..

అక్షర దర్బార్, కేసముద్రం: కేసముద్రం మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు దస్రునాయక్, రావుల మురళి, బండారు దయాకర్, వోలం రమేష్, సిహెచ్ వసంతరావు, ఎండి అయబ్ ఖాన్, యాదగిరి, వేముల శ్రీనివాస్ రెడ్డి, దామరకొండ ప్రవీణ్, చిలువేరు సమ్మయ్య గౌడ్,బాలు,తరాల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

తాడిచెర్లలో..

అక్షర దర్బార్, మల్హర్ : తాడిచెర్ల పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి చెలుకల రాజు యాదవ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించగా, ఎంపీడీఓ శ్యాంసుందర్ హాజరై గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బందిని సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీఓ విక్రమ్ కుమార్, ఏపీఎం కమల, ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత, కారోబార్ అజ్మత్ అలీ, స్వశక్తి మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంగెంలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బిట్స్ లో నివాళులర్పిస్తున్న రాజేంద్రప్రసాద్ రెడ్డి

గిర్నిబావిలో పూలమాల వేస్తున్న శ్రీనివాస్ రెడ్డి

లక్ష్మీపురం గ్రామంలో నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

పరకాల ఎంపీడీవో కార్యాలయంలో..

మహాదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో



తాడిచెర్లలో జీపీ సిబ్బందికి సన్మానం

వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ దేవేందర్ రెడ్డి

దొంగలు దొరికిండ్రు..

- మహిళతో సహా ముగ్గురు అరెస్ట్
- సెప్టెంబర్ 30న దేవన్నపేట గ్రామస్తుడిపై దాడి
- పదివేల రూపాయలు దోచుకొని సెల్ ఫోన్‌తో పరార్
- హన్మకొండ పోలీస్‌స్టేషన్‌లో బాధితుడి ఫిర్యాదు
- బస్టాండ్‌లో నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

అక్షరదర్బార్, హన్మకొండ : దారుణంగా గాయపర్చి దోపిడీలకు పాల్పడుతున్న మహిళతో సహా ముగ్గురు నిందితులను హనుమకొండ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. వీరి నుండి తొమ్మిది వందల నగదు, సెల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో నగరానికి చెందిన జన్ను రాజ్ కుమార్, కట్కూరి యాకుబ్, కట్కూరి రేణుక ఉన్నారు. ఈ అరెస్ట్ కు సంబంధించి హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడించారు. దేవన్న పేట ప్రాంతానికి చెందిన బాధితుడు గడిచిన సెప్టెంబర్ 30న స్వగ్రామం వెళ్లేందుకు కిరాయి ఆటో కోసం గోపాల్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద ఆగి వుండగా నిందితులు ముగ్గురు ఒక్కసారిగా వెనుక నుండి వచ్చి బాధితుడుని తీవ్రంగా కొట్టి గుర్తు తెలియని ఆటోలో పోచమ్మకుంట శ్మశానవాటిక వద్దకు తీసుకుపోయారు. అక్కడ బాధితుడుని మరో మారు తీవ్రంగా దాడిచేసి అతని వద్ద వున్న పదివేల రూపాయలు, ఒక సెల్ ఫోన్ దోచుకోవడంతోపాటు బాధితుడి గూగుల్ పే నుండి మరో వెయ్యి రూపాయలను నిందితులు తమ ఖాతాలోకి బదిలీ చేయించుకున్నారు. అనంతరం నిందితులు ముగ్గురు తప్పించుకునిపోయారు. బాధితుడు హనుమకొండ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈక్రమంలోనే బుధవారం ఉదయం హనుమకొండ బస్ స్టాండ్‌లో నిందితులను అరెస్టు చేశారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభకబరిచిన హనుమకొండ ఇన్‌స్పెక్టర్ సతీష్, ఎస్సై సతీష్, హెడ్ కానిస్టేబుల్ రావూఫ్, కానిస్టేబుల్ గౌస్ పాషాను ఏసీపీ అభినందించారు.

పశువులకు టీకాలు

అక్షర దర్బార్, మహాదేవపూర్ : మండలంలోని మద్దులపల్లి గ్రామంలో బుధవారం పాడి గేదెలకు యాంటీ రాబిస్ టీకాలను వేశారు. గ్రామాల్లో ఉన్న గేదెలన్నింటికీ యాంటీ రాబిస్ టీకాలు వేసినట్లు మహాదేవపూర్ వెటర్నరీ డాక్టర్ రాజబాబు తెలిపారు. కుక్క కరిచిన వెంటనే పశువులకు తప్పని సరిగా యాంటీ రాబిస్ ఇంజక్షన్లు వాడాలని గ్రామస్తులకు వివరించారు.

టీకాలు వేస్తున్న వైద్యుడు

ఎంగిలిపూల బతుకమ్మ సంబురం

- ఊరూరా బతుకమ్మ సందడి
- మహాలయ అమవాస్యతో అట్టహాసంగా ప్రారంభం
- 9 రోజులపాటు కన్నుల పండువగా వేడుకలు
- ఆటపాటలతో హోరెత్తుతున్న ఊరూవాడ..

అక్షరదర్బార్, వరంగల్ : తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్న బతుకమ్మ వేడుకలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మహాలయ అమవాస్య నుంచి తొమ్మిది రోజులపాటు కన్నులపండువగా వేడుకలు కొనసాగనున్నాయి. తొలిరోజు బుధవారం ఎంగిలిపూల బతుకమ్మను పేర్చి మహిళలు వేడుకలకు శ్రీకారం చుట్టారు. ఉదయం నుంచే తీరొక్క పూలు తెచ్చి ఉపవాసంతో బతుకమ్మను పేర్చి గౌరమ్మను ప్రతిష్టించి పూజలు చేశారు. సాయంత్రం తీరొక్క బతుకమ్మలతో పిల్లాపాపలతో ఆయా గ్రామాల్లోని గుళ్లు, చెరువుల వద్దకు చేరుకొని మహిళలు ఆడిపాడారు. గౌరమ్మ గౌరమ్మ ఉయ్యాలో అంటూ.... ఒక్కేసి పువ్వేసి చందమామ అంటూ.... బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. కోలాటాలు, పాటలు, వాయనాలతో పూల పండగకు అపూర్వ స్వాగతం పలికారు.

సమంత విడాకులకు కారణం కేటీఆర్

- హీరోయిన్ల ఫోన్ ట్యాప్ చేసింది నువ్వే కదా..
- వారి జీవితాలతో అడుకున్నావ్..
- మత్తు పదార్థాలు అలవాటు చేసినవ్..
- సోషల్ మీడియాలో ట్రోలింగ్స్ పై హరీష్ రావు స్పందించారు..
- నువ్వెందుకు రియాక్ట్ కాలేదు.. మనిషివి కాదా..?
- మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పై నిప్పులు..

అక్షరదర్బార్, హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్‌పై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. సమంత – నాగ చైతన్య విడాకులకు కారణం కేటీఆర్ అని ఆరోపించారు. కేటీఆర్ తీరుతో సినీ పరిశ్రమలో చాలా మంది హీరోయిన్లు ఇబ్బంది పడ్డారని విమర్శించారు. తనపై సోషల్ మీడియాలో చేసిన పోస్టులపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశానని చెప్పారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆమె... కేటీఆర్ పై నిప్పులు చెరిగారు. చాలా మంది హీరోయిన్లు పెళ్లిళ్లు చేసుకొని విడిపోవడానికి కూడా కేటీఆర్ కారణమని సంచలన ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన మూడు సోషల్ మీడియా అకౌంట్లు దుబాయ్ నుంచి ఆపరేషన్స్ జరుగుతున్నాయని అన్నారు. తనపై అసభ్యకరమైన పోస్టులు పోస్టులు పెడితే కనీసం ఖండించకుండా... ఇష్టానుసారంగా కేటీఆర్ మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో ఉన్న కేటీఆర్... పోస్టులు పెట్టిన వారిని పార్టీ నుంచి బహిష్కరించకుండా... వెనకేసుకొచ్చేలా మాట్లాడతున్నారని అన్నారు. పోస్టుల వ్యవహారంపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశానని చెప్పారు.

వాళ్ల జీవితాలతో ఆడుకున్నావ్..

"కేటీఆర్ మంత్రిగా ఉన్నప్పుడు ఎంతో మంది హీరోయిన్ల జీవితాలతో ఆడుకున్నాడు. డ్రగ్స్ కేసుల్లో ఇరికించి ఇబ్బందులు పెట్టాడు. నాగచైతన్య – సమంత విడిపోవడానికి కారణం కేటీఆర్. చాలా మంది హీరోయిన్లు సినిమా ఫీల్డ్ నుంచి బయటికి వెళ్లడానికి కూడా కారణం కేటీఆర్. ఈ విషయం అందరికీ తెలుసు" అని కొండా సురేఖ వ్యాఖ్యానించారు. మహిళనైన తనపై అసభ్యకర పోస్టులు పెట్టడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని బీఆర్ఎస్ పార్టీకి చెందిన హరీశ్ రావు కనీసం ఖండించారని గుర్తు చేశారు. కానీ కేటీఆర్ మాత్రం సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. గతంలో మేయర్ విజయలక్ష్మీ, మంత్రి సీతక్కపై కూడా అసభ్యకరమైన పోస్టులు పెట్టారని గుర్తు చేశారు. ఈ పోస్టుల వ్యవహారంపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కొండా సురేఖ అభిప్రాయపడ్డారు.

- కాజీపేట జాగీర్ వద్ద మూడున్నర ఎకరాలపై ఓ వ్యక్తి కన్ను
- సాదా బైనామ సృష్టితో భూమికి హక్కు పొందిన సదరు వ్యక్తి
- ఓ ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్లగా బాధితుడికి ఊరట
- వివాదానికి తెరపడే క్రమంలో రంగంలోకి ఓ రియల్టర్
- ముందస్తు అవగాహనతో ఆ రియల్టర్ కు మూడున్నర ఎకరాలు కట్టబెట్టిన రెవెన్యూ అధికారి
- పట్టాదారు పాస్ పుస్తకం అందజేతతో రూ.లక్షల లబ్ధి

డీల్@ రియల్టర్!

అక్షరదర్బార్, నిఘావిభాగం :

రెవెన్యూ శాఖలోని కొందరు అధికారులు తమ స్వప్రయోజనాల కోసం రియల్టర్లను చేరదీస్తున్నారు. అక్రమార్జన కోసం వారిని ఆదాయ వనరుగా మలుచుకుంటున్నారు. చివరకు రియల్టర్లు కేంద్రంగా తమ అక్రమాలకు తెరలేపుతున్నారు. ఈ క్రమంలో వ్యవసాయ భూముల్లో అనుమతులు లేకుండా వెలుస్తున్న అక్రమ వెంచర్లలోని ప్లాట్లను దర్జాగా రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. ప్లాట్లను వ్యవసాయ భూమిగానే తాము రిజిస్ట్రేషన్ చేస్తున్నందుకు ఒక్కో ఫ్లాట్ కు ముందుగానే రేటు ఫిక్స్ చేసి ముడుపులు స్వీకరిస్తున్నారు. అంతేకాదు మరో అడుగు ముందుకేసి తమ దృష్టికి వచ్చిన వివాదం గల భూముల్లో రియల్టర్లను దింపుతున్నారు. ఇంకేముంది డీల్ కుదుర్చుకుని వివాదంలో ఉన్న విలువైన భూములను తమ అధికారంతో రియల్టర్ల పరం చేస్తున్నారు. ఈ క్రమంలో అనేకమంది భూముల యజమానులు తమ ల్యాండ్స్ ను కోల్పోతున్నారు. ఇందుకు కారణమైన రెవెన్యూ శాఖ అధికారులు మాత్రం 'తమ దారి రహదారి' అనే రీతిలో అక్రమ సంపాదనలో లక్ష్యాన్ని సాధిస్తున్నారు. హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలోని కాజీపేటజాగీర్ వద్ద ఇదే జరిగింది. ఇక్కడ ఒకరికి చెందిన మూడున్నర ఎకరాలపై వివాదం నడుస్తుండగా రెవెన్యూ అధికారి ఓ రియల్టర్ ను రంగంలోకి దింపి 'విజయ' తీరాలకు చేరారు. ఇద్దరు గొడవ పడుతుంటే మధ్యలో రియల్టర్ కు విలువైన మూడున్నర ఎకరాలపై హక్కులు కల్పించి తన మార్క్ చాటారు.

- అసలేమి జరిగిందంటే

కాజీపేటజాగీర్ పరిధిలో ఇద్దరు సోదరులకు ఏడు ఎకరాల వ్యవసాయ భూమి ఉండేది. వీరిలో అన్న తన వాటా మూడున్నర ఎకరాల భూమిని ఇతరులకు అమ్మేశాడు. ఆ తర్వాత నగరం విస్తరిస్తుండటం, భూమి విలువ పెరగడంతో తమ్ముడికి ఇక్కడ ఉన్న మూడున్నర ఎకరాలపై అన్న భూమి కొనుగోలు చేసిన వ్యక్తితో పాటు స్థానికంగా ఉన్న మరో వ్యక్తి కన్ను పడింది. ఈ క్రమంలో 15 ఏళ్ల క్రితం స్థానిక వ్యక్తి తాను ఆ భూమిని 1986లో కొనుగోలు చేసినట్లు సాదా బైనామ ఒకటి సృష్టించాడు. అవగాహనతో ఇది జరగడం వల్ల అప్పట్లో రెవెన్యూ అధికారులు సహకరించి స్థానిక వ్యక్తి పేరు రికార్డుల్లో నమోదు చేసి అతనికి మూడున్నర ఎకరాలపై హక్కు కల్పించారు. చాలా రోజుల తర్వాత ఈ విషయం వెలుగులోకి రావడంతో ఈ మూడున్నర ఎకరాల భూమి యజమాని ప్రభుత్వంలోని ఓ ఉన్నతాధికారిని కలిసి జరిగిన విషయాన్ని వివరించారు. ఆయన దరఖాస్తు పరిశీలించిన సదరు ఉన్నతాధికారి మూడున్నర ఎకరాల భూమి తనను సంప్రదించిన వ్యక్తి దేనని నివేదిక ఇచ్చారు. దీనిపై అప్పటికే అడ్డదారిలో ఈ భూమికి హక్కు పొందిన స్థానిక వ్యక్తి మరో ఉన్నతాధికారిని కలిసి మూడున్నర ఎకరాల భూమి తనదేనని, న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ వినతిపై సదరు ఉన్నతాధికారి ఇంకా ఒక నిర్ణయం తీసుకోక ముందే ఆరేళ్ల క్రితం కాజీపేట మండలంలో పనిచేసిన ఓ రెవెన్యూ అధికారికి ఒక ఆలోచన తట్టింది. ఇంకేముంది చక్రం తిప్పి 'స్నేక్' ను గుర్తు చేశారు.

- రంగంలోకి రియల్టర్

2018లో అప్పటి ప్రభుత్వం ధరణి పోర్టల్ ను అమల్లోకి తెచ్చింది. అంతకంటే ముందు ల్యాండ్ రికార్డు అప్డేషన్ ప్రోగ్రాం (ఎల్ ఆర్ యుపీ) నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా వివాదం లేని భూములను పార్ట్ 'ఏ' లో చేర్చి రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేయాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించింది. ఇదే అదనుగా అప్పట్లో కాజీపేట మండలంలో పనిచేసిన ఓ రెవెన్యూ అధికారి అన్నీ తానై కాజీపేటజాగిర్ వద్ద వివాదంలో ఉన్న విలువైన మూడున్నర ఎకరాల భూమి కోసం ఓ రియల్టర్ ను రంగంలోకి దింపారు. ముందుగానే డీల్ కుదురుకొని తనకున్న అధికారంతో అప్డేషన్ ప్రోగ్రాంలో రికార్డులను సరిచేసి రియల్టర్ కు మూడున్నర ఎకరాల భూమిని కట్టబెట్టినట్లు తెలిసింది. కొత్త పట్టాదారు పాస్ పుస్తకం కూడా అందజేయడంతో ధరణి పోర్టల్ లో మూడున్నర ఎకరాలు ఆ రియల్టర్ దేనని నమోదైంది. ఈ వ్యవహారంలో సదరు రెవెన్యూ అధికారి డీల్ విలువ రూ.15 లక్షలు అని ప్రచారంలో ఉంది. ఆ సమయంలో ఇక్కడ పని చేసిన ఓ ఉన్నతాధికారి సహాయంతో సదరు రెవెన్యూ అధికారి ఇదంతా చేసినట్లు సమాచారం. ఈ రియాల్టర్ కు మూడున్నర ఎకరాలకు పట్టాదారు పాస్ పుస్తకాన్ని జారీ చేయడానికి ముందు ఇతరులకు, సదరు రెవెన్యూ అధికారికి మధ్య ఈ భూమి విషయమై భేరసారాలు కూడా జరిగినట్లు తెలిసింది. రూ.లక్షలు పుచ్చుకొని సదరు అధికారి మూడున్నర ఎకరాల భూమిని రియల్టర్ పరం చేయడంతో బాధితుడు ఇప్పటికీ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాడు. అక్రమాల్లో తనదైన శైలి కనబరుస్తున్న ఈ అధికారి దందాలు ఒక కాజీపేట లోనే కాదు ఆయన పనిచేసిన ఇతర మండలాల్లో కూడా కోకొల్లలుగా ఉన్నట్లు సమాచారం.

అశోక్ బాబుపై వేటు

- యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల
- అసిస్టెంట్ రిజిస్ట్రార్ అశోక్ బాబు సస్పెన్షన్
- ఉత్తర్వులు జారీ చేసిన కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి
- ఏఆర్‌పై గతంలో నుంచే అనేక అవినీతి ఆరోపణలు
- యూనివర్సిటీలో భూములు కబ్జాచేశాడంటూ ప్రభుత్వానికి ఫిర్యాదులు
- విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశాలు..
- నిన్ననే వర్సిటీకి వచ్చిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

అక్షరదర్బార్, హన్మకొండ : యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల సుబేదారిలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ పీ అశోక్ బాబుపై వేటు పడింది. ఏఆర్‌ను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ మల్లారెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. ఏఆర్ అశోక్‌బాబుపై గతంలో నుంచే అనేక అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. యూనివర్సిటీలో భూములు కబ్జాచేశాడని, అక్రమ నిర్మాణాలు చేపట్టాడని పలు మార్లు విద్యార్థినేతలతోపాటు అకుట్ బాధ్యులు ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించగా... నిన్న విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు వర్సిటీకి వచ్చి ఎంక్వైరీ జరిపారు. ఈక్రమంలోనే ఇవాళ ఏఆర్ అశోక్ బాబు సస్పెన్షన్‌కు గురవడం సంచలనంగా మారింది. ఈ ఘటన వర్సిటీలో తీవ్ర చర్చనీయాంశమైంది.

ఎక్స్ పైర్డ్ మందులు విక్రయం

- 2 ఎకరాల చేను నష్టపోయిన రైతు
- వ్యాపారిపై కాటారం పీఎస్ లో ఫిర్యాదు

ఎక్స్ పైర్డ్ అయిన ఫెస్టిసైడ్

అక్షర దర్బార్,కాటారం : రెక్కాడితే డొక్కాడని రైతు కుటుంబం వారిది.పంట చేను తప్ప మిగతా ప్రపంచం తెలియని పరిస్థితి ఆ రైతుది..అలాంటి రైతుని కాటారంలోని ఓ ఫర్టిలైజర్ షాపు యజమాని కాలం చెల్లిన ఫెస్టిసైడ్ మందుని ఇచ్చి తన కుటుంబంలో చిచ్చు రేపిన ఘటన కాటారం సబ్ డివిజన్ లో చోటుచేసుకుంది. అసలు విషయానికొస్తే మహాముత్తారం మండలం యామన్పల్లికి చెందిన రత్నం రాంచందర్ అనే రైతు గారెపల్లిలోని క్రాంతి కుమార్ ఫర్టిలైజర్ షాపులో పత్తి చేనుకు ఇగురు రావడానికి రెండు లీటర్ల ఇగురు మందును తీసుకుని రెండు ఎకరాల్లో ఆ మందుని పిచికారి చేసిండు.వారం రోజుల తర్వాత పత్తి చేనులో గల ఆకులు రాలిపోతూ కాయలు సైతం రాలిపోవడం సదరు రైతు గమనించాడు. దీంతో అప్రమత్తమైన సదరు రైతు కాటారంలోని సదరు ఫర్టిలైజర్ షాపుకు వచ్చి నిలదీయగా మీరేం చేసుకుంటారో చేసుకోండని బెదిరించాడని సదరు రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈనేపథ్యంలో కాటారం పోలిస్ స్టేషన్లో సదరు రైతు ఫిర్యాదు చేయగా తగిన న్యాయం చేస్తామని హామి ఇచ్చినట్లు సమాచారం.

మానసికోల్లాసానికి యోగా దోహదం

భూపాలపల్లి ఎస్సై సుధాకర్

అక్షర దర్బార్,భూపాలపల్లి : మానసికోల్లాసానికి యోగా దోహదపడుతుందని భూపాలపల్లి ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో పరి వార్ యోగా సాధన గురువు యాసోజు మాధవచారి ఆధ్వర్యం లో బాలబాలికలకు వ్యక్తిత్వ, వికాస నైపుణ్యతపై అవగాహన శిక్షణ తరగతులను ఎస్సై ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యోగా శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తుందని అన్నారు. అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సాధకులు తాటి వెంకన్న, సామంతుల శ్యామ్, బొడ్డు వంశీకృష్ణ, ఎర్రం సతీష్ కుమార్, వేషాల రవీందర్, బడితల రమేష్, శేఖర్ నాని, రాంబాబు, రాము, దిలీప్ రెడ్డి,తిరుపతి, రమణ పాల్గొన్నారు.